## మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో జోరుగా చేరికలు

## మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ లో చేరిన తాండూరు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ పరిమళ రవీందర్.





**జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (జనవరి 20)**

తాండూరు పట్టణంలో ఏంపిటి ఫంక్షన్ హాల్ లో జరిగిన చేరికల కార్యక్రమంలో తాండూరు పట్టణం కి చెందిన మాజీ కౌన్సిలర్ పరిమళ మరియు వారి భర్త సీనియర్ నాయకులు రవీంధర్ వారి అనుచరులతో పాటు రజక సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణ అదేవిధంగా 13 మరియు 15 వ వార్డు కు చెందిన కాంగ్రెస్ నాయకులకు తాండుర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ తాండూరు మున్సిపల్ ను బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకోబోతున్నదని తెలిపారు.

ఎమ్మెల్యే తలకిందులుగా తపస్సు చేసిన కాంగ్రెస్ పార్టీ గెలవదని అన్నారు.

రాష్ట్రంలోకాంగ్రెస్పార్టీ ఓడిపోయే మున్సిపాలిటీలలో తాండూరు మొదటి స్థానంలో ఉంటుందని తెలిపారు.నీకు అభ్యర్థులు దొరకక నా అనుచరులని అడుక్కుంటున్నావని అన్నారు.

మీ దొంగ హామీలు,దొంగ గ్యారంటీలతో మోసపోయినట్లు ప్రజలు గ్రహించారని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ నాయకుల్లారా మనోహర్ రెడ్డి నీ నమ్మకండి వాడుకుని వదిలేస్తాడని అన్నారు.

శ్రీనివాస్ రెడ్డి భిక్షతో మనోహర్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యారని అన్నారు.కాంగ్రెస్ పార్టీని సమాధి కట్టడానికి తాండూరు ప్రజలు ఫిక్స్ అయ్యారని తెలిపారు.

తాండూరుకు మంజూరు అయిన రూ.18 కోట్ల(యుఐడిఎఫ్) నిధుల్లో రూ.15 కోట్లు జాతీయ హౌసింగ్ బ్యాంక్ ద్వారా రుణం కాగా,తాండూరు మునిసిపాలిటీ ఈ లోన్ మొత్తాన్ని తిరిగి చెల్లించాల్సి ఉంటుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది కేవలం రూ.3 కోట్లు మాత్రమే అని అన్నారు.ఈ కార్యక్రమములో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజు గౌడ్,సీనియర్ నాయకులు సాయిపూర్ నర్సింలు,శ్రీనివాస్ చారి,మాజీ మున్సిపల్ చైర్మన్ కోట్రికే విజయలక్ష్మి,శ్రీనివాస్ చారి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శోభారాణి,బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేందర్ గౌడ్,వార్డ్ ఇంచార్జ్ సందీప్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ లు మంఖాల రాఘవేందర్,వరాల శ్రీనివాస్ రెడ్డి,సంగీత ఠాకూర్,అనురాధ, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి సలీం,నాయకులు బషారత్, యూనిస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో ఆదర్శవంతమైన పరిపాలన అందించాలి... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

## 5 రోజుల పాటు నూతన సర్పంచ్ లకు శిక్షణ కార్యక్రమం

**జన సముద్రం న్యూస్ :**
**జనవరి19 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)**





నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు గ్రామాలలో ఆదర్శవంతమైన పరిపాలన అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.

సోమవారం పెద్ద కాల్వలోని మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో నూతన సర్పంచ్ లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన నూతన సర్పంచ్ లకు, వార్డు సభ్యులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. గ్రామ అభివృద్ధి, పరిపాలన అంశంలో రాజకీయాలను దూరంగా ఉంచుతూ రాబోయే 5 సంవత్సరాల పాటు పని చేయాలని కలెక్టర్ సూచించారు.

పంచాయతీ పాలనలో వచ్చిన మార్పులను సర్పంచ్ లు అర్థం చేసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఆర్థిక సంఘం నిధులు నేరుగా గ్రామ పంచాయతీ లకు చేరుతాయని, అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అందించే నిధులు, పన్నుల వసూలు, ఇతర ఆదాయ మార్గాలు, బడ్జెట్ రూప కల్పన, పంచాయతీలో పాలన వ్యవహారాలు, పారిశుధ్య నిర్వహణ, గ్రీన్ బడ్జెట్ తదితర అంశాల సంబంధించి 5 రోజులపాటు సర్పంచ్ లకు శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు.

గ్రామీణ ఉపాధి హామీ పథకం లో వచ్చిన మార్పులను కూడా సర్పంచ్ లు గమనించాలని, వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకుంటూ పంచాయతీ అభివృద్ధికి నిధులు ఎలా సమకూర్చుకోవాలి, గ్రామ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన, గ్రామంలో నూతన నిర్మాణాలకు, లే ఔట్ లకు అనుమతుల మంజూరుకు పాటించాల్సిన నియమ నిబంధనలు వంటి అంశాల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం వివిధ కేటగిరీలలో మంచి ప్రతిభ కనబరిచే గ్రామాలకు ప్రోత్సాహకాలు అందిస్తుందని, సదరు నిధులు మన గ్రామాలకు వచ్చే విధంగా అవసరమైన మార్పులు తీసుకుని వచ్చేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.

గ్రామాలలో చేపట్టే అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలు తప్పనిసరిగా ఎంబీ రికార్డులలో నమోదు అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.

గ్రామ పంచాయతీ అభివృద్ధి పరిపాలనకు సంబంధించిన వ్యవహారాలు, బిల్లుల నమోదు , చెల్లింపుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ నమోదు చేయడం పై అవగాహన పెంచుకొని గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితీ అధికారి వీర బుచ్చయ్య, జడ్పీ సీఈవో నరేందర్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల చుట్టే కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

- ఆర్థికంగా పరిపుష్ఠితి చెందుతేనే కుటుంబం తద్వారా రాష్ట్రం బాగుంటుంది.
- హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్




**జనసముద్రం న్యూస్ హుజూరాబాద్ జనవరి 19**

సోమవారం రోజున హుజురాబాద్ పట్టణంలో ఇందిరా మహిళా శక్తి సంఘం,పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఇంద్ర మహిళ స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

గత రెండు సంవత్సరాలకు గాను 73,93,823/- రూపాయల చెక్కులు 553 మహిళా సంఘాల బీపీఎల్ కుటుంబాలకు మెప్మా ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని దాంట్లో భాగంగానే ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోపే మహాలక్ష్మి పథకంలో ఉచిత బస్సు సౌకర్యాన్ని అందజేశామని, ఇందిరమ్మ ఇళ్ల ద్వారా సొంతింటి కలను నెరవేరుస్తున్నామని,పదేళ్ల నిరీక్షణ తర్వాత రేషన్ కార్డులు అందజేశామని,ప్రతి పేదవాడికి కడుపునిండా సన్న బియ్యం అందజేస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వమని ప్రజా ప్రభుత్వమని అన్నారు.

రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అమల్లోకి తీసుకువస్తామని,త్వరలోనే హుజూరాబాద్ లో డబుల్ బెడ్ రూంలను పంచుతున్నామని పేదల ప్రభుత్వమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ కమిషనర్ సమ్మయ్య, మున్సిపల్ అధికారులు, మెప్మా అధికారులు, హుజురాబాద్ పట్టణ టౌన్ అధ్యక్షుడు మేకల తిరుపతి,మహిళా అధ్యక్షురాలు వేముల పుష్పలత,కాంగ్రెస్ నాయకులు,మైనారిటీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రీడా పోటీలను ప్రారంభించిన హుజురాబాద్ సి ఐ కరుణాకర్..




**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జనవరి 19**

హుజురాబాద్ హైస్కూల్ మైదానం ప్రాంగణం లో సోమవారం హుజురాబాద్ లోని కాకతీయ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో జనవరి 26 రిపబ్లిక్ డే సందర్భంగా క్రీడా పోటీలు (కబడ్డీ,క్రికెట్)అట్టహాసంగా ప్రారంభం అయ్యాయి.ఈ కార్యక్రమానికి హుజురాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ హాజరై ,టీం లతో కరచాలనం చేసి వారిని ప్రోత్సహించారు.ఈ సందర్భంగా సి ఐ మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపు నీ ఎలా తీసుకున్నారో ఓటమి నీ కూడా అలాగే తీసుకోవాలని తారతమ్యం లేకుండా పోటీలలో పాల్గొని బహుమతులు గెలవాలని వారికి తెలియజేశారు..ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు

## గ్రామీణ జానపద కళలకు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రోత్సాహం.

**జనసముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్**




ఆమనగల్ మండలం సింగంపల్లి గ్రామంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కల్యాణం బయలు నాటకానికి రూ.25,000/- ఆర్థిక సహకారం ఐక్యత ఫౌండేషన్ సభ్యుల ద్వారా నిర్వాహకులకు అందజేశారు..

ఈ సందర్భంగా ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు మాట్లాడుతూ..

సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. గ్రామీణ కళలను ప్రోత్సహించడం యొక్క ముఖ్య ఉద్దేశ్యం..

గ్రామీణ కళలు సంస్కృతికి ప్రాణమని,రామాయణం వంటి బయలు జానపద నాటకాలు మన సంస్కృతిని చరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విశేషమైన పాత్ర ఉందని,నేటి యువతకు మన చరిత్రను,సంప్రదాయ విలువలు తెలియజేయడంలో ఇలాంటి కళారూపాలు ఎంతో ఉపయోగపడతాయని,

గ్రామీణ జానపద కళాకారులకు తగిన ప్రోత్సాహం లభిస్తే వారి ప్రతిభ మరింత వెలుగులోకి వస్తుందని,సంప్రదాయ కళలు నిలబడతాయని ఉద్దేశ్యంతోనే గ్రామీణ కళలు,సాంస్కృతిక కార్యక్రమాలకు సహకారం అందిస్తున్నారని తెలుపుతూ,

సుంకిరెడ్డి.భవిష్యత్ లో ఇలాంటి వాటిని ప్రోత్సహించడానికి ముందుంటారని ఈ సందర్భంగా తెలియజేశారు.

ఈ సందర్భంగా గ్రామస్తులు,నాటక నిర్వాహకులు మాట్లాడుతూ..

గ్రామీణ జానపద కళలను ప్రోత్సహిస్తూ మాకు పెద్ద మొత్తంలో 25 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించిన సుంకిరెడ్డి.కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో .. ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు, గ్రామ మాజీ సర్పంచ్ నరసింహ,గ్రామస్తులు సత్తయ్య, విష్ణు, స్కైలాబ్, వెంకటయ్య, మల్లయ్య, లక్ష్మయ్య, జంగయ్య, యాదయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

## దంతాలపల్లి హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 19**

మహబూబాబాద్ జిల్లా లో దంతాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు శిక్ష విధిస్తూ మహబూబాబాద్ ప్రధాన జిల్లా మరియు సెషన్స్ కోర్టు తీర్పు వెలువరించింది.

ఈ కేసులో రేపోని గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన మిడతపల్లి మంగమ్మ ఫిర్యాదు చేయగా, వీరారం గ్రామానికి చెందిన గుండె అజిత్ నిందితుడిగా నమోదయ్యాడు. కేసుకు సంబంధించిన సాక్ష్యాధారాలను కోర్టు పరిశీలించిన అనంతరం నిందితుడు నేరం చేసినట్లు రుజువవడంతో, సీఆర్పీసీ సెక్షన్ 235(2) ప్రకారం జీవిత ఖైదుతో పాటు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు రూ.30,000 జరిమానా విధించింది.

ఈ కేసును ప్రధాన జిల్లా మరియు సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఎం.డి. అబ్దుల్ రఫీ విచారించారు. ప్రాసిక్యూషన్‌ను ఇన్‌చార్జ్ స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొంపల్లి వెంకటయ్య నడిపించారు. కోర్టు లైజన్ అధికారిగా ఎన్. జీనత్, ఎస్ఐ, డీసీఆర్బీ విధులు నిర్వహించగా, కేసు బ్రీఫింగ్‌ను పి. రాజు, ఎస్ఐ, దంతాలపల్లి మరియు టి. గణేష్, సీఐ, తొర్రూరు సర్కిల్ చేపట్టారు.

కేసు దర్యాప్తును మొదటగా ఎఫ్ఐఆర్ నమోదు చేసిన వై. నందీప్, అప్పటి ఎస్ఐ, దంతాలపల్లి నిర్వహించగా, తరువాత విచారణను వి. చెరాలు, అప్పటి సీఐ, తొర్రూరు సర్కిల్ పూర్తి చేసి చార్జ్‌షీట్ దాఖలు చేశారు. కోర్టు డ్యూటీని బి. మంగిలాల్, దంతాలపల్లి పోలీస్ స్టేషన్ నిర్వర్తించారు. దంతాలపల్లి పోలీసుల సమిష్టి కృషితో నిందితుడికి శిక్ష ఖరారైందని జిల్లా ఎస్పీ డా. శబరీష్ వారిని అభినందించారు

## నవభారత అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు తలారి నరసింహ ను అభినందించిన ఎమ్మెల్యే నారాయణరెడ్డి

**వెల్దండ,జనవరి,20(జనసముద్రం న్యూస్)**



బైరాపూర్ గ్రామ నవభారత అంబేద్కర్ సంఘం నూతన కమిటీ అధ్యక్షునిగా ఇటీవల ఎన్నికైన తలారి నరసింహ ను సోమవారం ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి అభినందించారు,

హైదరాబాదులోని ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి నివాసంలో తలారి నరసింహ మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం నరసింహకు శాలువా కప్పి అభినందించారు, అనంతరం నవభారత అంబేద్కర్ సంఘం నూతన కమిటీ లెటర్ ప్యాడ్ ను ఎమ్మెల్యే నారాయణరెడ్డి చేతుల మీదుగా విడుదల చేశారు, ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు కృష్ణ,సత్యం,సురేష్ కార్యదర్శి సైదులు,కోశాధికారి రాములు,సహాయ కార్యదర్శి విష్ణు, వెంకటేష్, సైదులు,చిన్న జంగయ్య,బాల్ నరసింహ, రామస్వామి,కృష్ణయ్య,సాయి తిరుమల తదితరులు పాల్గొన్నారు.

## జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు అవగాహన




**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 19**

మహబూబాబాద్ జిల్లా లో రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని మహబూబాబాద్ పట్టణంలోని జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై జిల్లా రవాణా శాఖ & పోలీసులు అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ట్రాఫిక్ నిబంధనలు పక్కగా పాటించడం, జీబ్రా క్రాసింగ్ లను వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్ అనుసరించడం, వాహనాలను ఓవర్టేక్ చేయడం, రోడ్డు ప్రమాదాల నివారణకు పక్కాగా పాటించవలసిన అంశాలు సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, అధిక దూరం ప్రయాణించినప్పుడు విశ్రాంతి తీసుకోవడం, శీతాకాలం వర్షాకాలం లలో రోడ్డుపై ప్రయాణించే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాలపై పిల్లలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు, తేదీ జనవరి 1 నుండి 31 వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు...

ప్రతీ ఒక్కరు బాధ్యతయూతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని డి ఎస్ పి తిరుపతి రావు అన్నారు ఈ కార్యక్రమంలో సి ఐ మహేందర్ రెడ్డి ట్రాఫిక్ ఎస్ ఐ అరుణ్ కుమార్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ ఎం.సాయి చరణ్, కళాశాల ప్రిన్సిపల్ బలరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణా స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరించిన: ఎమ్మెల్యే డా. మురళీ నాయక్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జనవరి 19**



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని తమ క్యాంపు కార్యాలయంలో తెలంగాణా స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరించి జర్నలిస్ట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిర్రగొని ఉదయ్ ధీర్, జిల్లా కార్యదర్శి పోతుగంటి సతీష్ చారి మరియు జర్నలిస్ట్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. భూక్య మురళీ నాయక్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా. ఉమా మురలీనాయక్.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నేతలు గణపురం అంజయ్య, బండారు వెంకన్న, చెన్నూరి విజయలక్ష్మి,మాజీ కౌన్సిలర్ భూక్య లక్ష్మి, రియాజ్ అన్సారీ, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram